# పత్రికాప్రకటన

# ఆచార్య బిరుదురాజు రామరాజు స్మారకోపన్యాసం ధర్మనిధి వ్యవస్థాపన.

దక్షిణభారత దేశంలో విశ్వవిద్యాలయాలలో 1952లోనే మొట్టమొదటి సారి జానపద విజ్ఞానంలో పిహెచ్.డి చేసిన మార్గదర్శకుడైన జానపద విజ్ఞాని ఆచార్య బిరుదురాజు రామరాజుగారు. జానపద విజ్ఞానిగా ఆయన విశిష్ట పరిశోధన చేయడమే కాక నాలుగు తరాలకు మార్గదర్శకుడుగా ఉండి ఎందరో జానపద పరిశోధకులను తయారు చేశాడు. అంతే కాకుండా ఆయన సంస్కృతం, ఆంధ్రం, ప్రాకృత భాషలలో అసామాన్యమైన పాండిత్యం ఉండి ఎన్నో ప్రాచీన గ్రంథాలను పరిష్కరించి ప్రచురించారు. సుమారు 70 గ్రంథాలను రాసారు. ద్రావిడ విశ్వవిద్యాలయం ఆరంభం అయ్యే దశలో ప్లానింగ్ అండ్ మానిటరింగ్ బోర్డ్ సభ్యుడుగా ఉండి విశ్వవిద్యాలయ వ్యవస్థాపనకు ఎంతో కృషి చేసి వేరు వేరు శాఖల ఉనికికి కారణం అయ్యారు.

ఇంత గొప్ప ఆచార్యుని స్మరణలో ప్రతి సంవత్సరం ఒక పరిశోధన ప్రసంగాన్ని అత్యంత అనుభవజ్ఞుడైన ఆచార్యుడు పరిశోధకునితో ఇప్పించేందుకు వీలుగా ఒక ఎండోమెంట్ లేదా ధర్మనిధిని ఈ రోజు ద్రావిడ విశ్వవిద్యాలయంలో వ్యవస్థాపన చేశారు. ఆచార్య బిరుదు రాజు రామరాజు గారి శిష్యుడు ద్రావిడ విశ్వవిద్యాలయంలో సీనియర్ ఆచార్యుడు ఆచార్య పులికొండ సుబ్బాచారి ఒక లక్షరూపాయల నిధిని అందించి ఈ ధర్మనిధినిఆచార్యబిరుదురాజు రామరాజు స్మారకోపన్యాసం అనే ధర్మనిధిని వ్యవస్థాపన చేశారు. దీనికి మరొక లక్షరూపాయలు త్వరలో అదనంగా అందించడానికి కూడా అంగీకరించారు. ఈ నిధిపైన వచ్చే వడ్డీతో ప్రతి సంవత్సరం ఈ విద్యాత్మక కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయం నిర్వహిస్తుంది.

